



# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

PUBLISHED: RANGAREDDY | సంపుటి: 10 | సంచిక: 19 | శనివారం, 31 జనవరి, 2026 | ఎడిటర్: బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు: 5 | వెల: 3/-


## ఇరిగేషన్ శాఖను బీఆర్ఎస్ సర్వనాశనం చేసింది

- బీఆర్ఎస్ నేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం
- ఇరిగేషన్ శాఖను బీఆర్ఎస్ సర్వనాశనం చేసిందని ధ్వజమెత్తారు..



## డిప్యూటీ సీఎంగా సునేత్ర పవార్

- అజిత్ పవార్ మరణంతో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఆయన భార్య సునేత్ర పవార్ బాధ్యతలు చేపట్టనున్నారు.
- శనివారం ప్రమాణస్వీకారం..



## ముగిసిన నామినేషన్ల పర్వం

- జిల్లాలో 1,371 నామినేషన్లు
- ఉపసంహరణ సమయానికి బీ ఫారాలు
- అభ్యర్థుల ఎంపికలో ప్రధానపార్టీల ఎత్తుగడ
- నామపత్రాలు సమర్పించిన ఆశావహులు
- కొందరికి అంతర్గతంగా గ్రీనసిగ్నల్...



## రేవంత్ రెడ్డి హార్వర్డ్ కోర్సు పూర్తి..

- తొలి సీఎంగా చరిత్ర
- హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ లో లీడర్ షిప్ కోర్సును పూర్తి చేసుకున్న రేవంత్
- సర్టిఫికెట్ అందించిన హార్వర్డ్ అధ్యాపకులు
- శిక్షణలో సాధారణ విద్యార్థిలా గడిపిన రేవంత్

రాజకీయాలు, పాలనా వ్యవహారాలతో అనునిత్యం ఎంతో బిజీగా ఉండే తెలంగాణ ముఖ్యమంత్రి అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. అమెరికాలోని ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ లో 'లీడర్ షిప్ ఇన్ ది ట్వంటీ ఫస్ట్ సెంచరీ: కాన్ఫ్లిక్ట్ అండ్ కరేజ్' ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ ను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న రేవంత్ కు హార్వర్డ్ అధ్యాపకులు సర్టిఫికెట్ ప్రదానం చేశారు. అధికారంలో ఉండగానే ఈ సర్టిఫికెట్ పొందిన తొలి భారతీయ ముఖ్యమంత్రిగా రేవంత్ చరిత్ర సృష్టించారు.

## టీజీ ఈఏపీసెట్ షెడ్యూల్ విడుదల



**హైదరాబాద్, జనవరి 30:** తెలంగాణ ఈఏపీసెట్ -2026 షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి శుక్రవారం ప్రకటించింది. ఫిబ్రవరి 14వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఫిబ్రవరి 19 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఈ దరఖాస్తుల స్వీకరణ చేస్తామని వివరించింది. మే 4, 5వ తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొంది. ఇక మే 9 నుంచి జూన్ 11వ తేదీ వరకు ఇంజినీరింగ్ విభాగంలో పరీక్ష నిర్వహిస్తామని ప్రభుత్వం వెల్లడించింది.

## రంగారెడ్డి, మెదక్ జిల్లాల భూములు పీఎన్‌బీకి అప్పగింత

- ఘనశ్యామ్‌దాస్ జ్యూవెల్స్ మనీలాండరింగ్ కేసులో ఈడీ చర్యలు
- పంజాబ్ నేషనల్ బ్యాంకుకు రూ.16 కోట్ల ఆస్తుల అప్పగింత
- మోసంతో పొందిన బంగారాన్ని అమ్మి ఆస్తులు కొనుగోలు చేసిన యజమాని
- నకిలీ పాస్‌పోర్టుతో విదేశాల్లోనూ లావాదేవీలు జరిపిన సంజయ్ అగర్వాల్
- కోర్టు అనుమతితో రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లోని భూములను స్వాధీనం చేసిన ఈడీ




## ఢిల్లీ కేంద్రంగా తెలంగాణకు ద్రోహం

- హరీశ్ రావు
- తెలంగాణ ప్రభుత్వం సీడబ్ల్యూసీ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేయాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్
- గోదావరి బనకచర్లను ఆపితేనే ఢిల్లీ మీటింగ్‌కు వెళ్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ అన్నారని..
- మరి ఇప్పుడెందుకు వెళ్తున్నారని ఆయన ప్రశ్నించారు..



## కేసీఆర్‌కు సిట్ మరోసారి నోటీసులు

- ఫామ్‌హౌస్‌లో విచారణ జరపాలన్న విజ్ఞప్తి తిరస్కరణ
- ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్‌కు రెండోసారి సిట్ నోటీసు
- ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరుకావాలని ఆదేశం
- నందినగర్ నివాసంలోనే విచారిస్తామని స్పష్టం చేసిన సిట్



## మా అక్క మాట్లాడటం లేదు

- కానిస్టేబుల్ సౌమ్య సోదరుడి ఆవేదన
- నిజామాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తూ గంజాయి స్మగ్లర్ల దాడిలో గాయపడ్డ ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య ఉదంతం అత్యంత బాధాకరం.
- విధి నిర్వహణలో ఒక మహిళా కానిస్టేబుల్‌పై ఇలాంటి దాడి జరగడం సభ్య సమాజాన్ని కలిచివేస్తోంది.
- ఈ పరిస్థితి ఇంకెవరికి రాకూడదు:శ్రవణ్

# ముగిసిన నామినేషన్ల పర్వం

జగిత్యాల, జనవరి 30: జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల స్వీకరణ ముగిసింది. ఇక ప్రధాన రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఆశావహులు ప్రచారంపై దృష్టిసారించారు. కాగా నామినేషన్ల స్వీకరణ ముగిసినప్పటికీ ప్రధానపార్టీలు అభ్యర్థుల జాబితాను విడుదల చేయలేదు. తమకే టికెట్ వస్తుందనే నమ్మకంతో ఓవైపు ఆశావహులు నామినేషన్లు దాఖలు చేయగా...మరోవైపు నామినేషన్ల ఉపసంహరణ సమయం వరకు వేచిచూసే ఆలోచనతో ఆయా పార్టీలు ఉన్నాయి. ప్రత్యర్థి పార్టీల కదలికలు, ఆశావహులు, అభ్యర్థుల ఎంపికను క్షుణ్ణంగా గమనిస్తున్నాయి. జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి, రాయికల్ మున్సిపాలిటీల్లోని 136 వార్డులకు ఎన్నికలు జరుగుతున్నాయి. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల దాఖలుకు సమయం లేకపోవడంతో ఆశావహులు హైరనా పడుతూనే తమ నామినేషన్లను సమర్పించారు. నామినేషన్లు దాఖలు చేసుకోవాలని కొందరికి ఆయా పార్టీలు అంతర్గతంగా గ్రీనసిగ్నల్ ఇచ్చినప్పటికీ బీ ఫారాలు ఇచ్చే విషయంలో మాత్రం తాత్సారం చేస్తున్నాయి. నామినేషన్ల ఉపసంహరణ సమయానికి ముందు అభ్యర్థులకు బీఫారాలు ఇచ్చేందుకు పార్టీలు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల జాబితా విడుదల కానప్పటికీ అంతర్గతంగా గ్రీనసిగ్నల్ లభించిన అభ్యర్థులు మాత్రం పార్టీల పేరుతో నామినేషన్లు దాఖలు చేశారు. బీ ఫారాల కేటాయింపులో తీవ్రఉత్కంఠ నెలకొంది. రాజకీయ పక్షాలు బీ ఫారాల విషయంలో సేఫ్ గేమ్ ఆడుతున్నాయి. ఈక్రమంలో పలువురు అభ్యర్థులు వివిధ సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. జిల్లాల్లోని మున్సిపాలిటీల్లో కొందరు ఆశావహులు ఒక పార్టీ నుంచి టికెట్లు కోసం ప్రయత్నాలు చేస్తూనే మరో పార్టీలోనూ టికెట్ విషయంలో టచలో ఉంటున్నారు. ఈ పార్టీలో కాకపోతే ఆ పార్టీలో..లేదంటే స్వతంత్రంగా అనే విధంగా ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారు. అయితే ఆయా పార్టీలు సైతం తమకు అనుకూలంగా ఉంటాడుతున్న అభ్యర్థి ప్రత్యర్థి పార్టీని వీడి తమ పార్టీ అభ్యర్థిత్వానికి రాకపోతాడా అనే లెక్కలతో గేమ్ ఆడుతున్నాయి. ప్రత్యర్థిపార్టీల కదలికలను, అభ్యర్థులను ఎంపికను పార్టీలు క్షుణ్ణంగా గమనిస్తున్నాయి. ఆశావహులు జంపింగ్ జపాంగ్‌ల విషయమై ఆలోచన చేస్తున్నప్పటికీ పార్టీలు సైతం జంపింగ్‌లను ప్రోత్సహించే విధంగా వ్యవహరిస్తున్నా యి. ఈ క్రమంలో ప్రత్యర్థి పార్టీలకు చెందిన అభ్యర్థుల జాబితా ఇదేనంటూ సోషల్‌మీడియాలో వైరల్ చేస్తున్నాయి. కాగా అభ్యర్థుల ఎంపిక విషయమై మూడురోజులుగా నిజామాబాద్ పార్లమెంట్




కాంగ్రెస్ ఇనచార్జి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో సమావేశాలు జరుగుతున్నాయి. మరోవైపు బీజేపీ కోర్ కమిటీ సైతం తమ పార్టీ ఒక వార్డుకు ముగ్గురి చొప్పున ఆశావహుల జాబితాను రాష్ట్రనాయకత్వానికి సమర్పిం చిందని ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తోంది. జగిత్యాల, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా గత మూడు రోజులుగా నిర్వహించిన నామినేషన్ల స్వీకరణ కార్యక్ర మంలో 1,029 మంది అభ్యర్థులు, 1,371 నామినేషన్లు సమర్పించినట్లు శుక్రవారం కలెక్టర్ కార్యాలయ అధికారులు ప్రకటించారు. ఇందులో జిల్లాలోని జగిత్యా ల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి మున్సిపాలిటీలు కలిపి కాంగ్రెస్ 519, బీజేపీ 289, బీఆర్ఎస్ 289, సీపీఐ (ఎం) 3, సీపీఐ 4, ఎఎంఐఎం 46, బీఎస్పీ 1, ఏఏపీ 5, బీఎస్పీ 1, జనసేన 31, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 11, ఇతరు లు 149 నామినేషన్లు దాఖలు చేసినట్లు ప్రకటించారు. ధర్మపురి మున్సిపా లిటీలో 113 నామినేషన్లు, జగిత్యాలలో 530 నామినేషన్లు, కోరుట్లలో 337 నామినేషన్లు, మెట్‌పల్లిలో 291 నామినేషన్లు, రాయికల్‌లో 100 నామినేషన్లను అధికారులు స్వీకరించారు

# రంగారెడ్డి, మెదక్ జిల్లాల భూములు పీఎన్‌బీకి అప్పగింత

సంచలనం సృష్టించిన ఘనశ్యామ్‌దాస్ జెమ్స్ ఉ జ్యూవెల్స్ మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కీలక ముందడుగు వేసింది. ఈ కేసులో అటాచ్ చేసిన ఐదు స్థిరాస్తులను పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ)కి అప్పగించింది. ప్రస్తుతం ఈ ఆస్తుల మార్కెట్ విలువ సుమారు రూ.16 కోట్లు ఉంటుందని ఈడీ హైదరాబాద్ జోనల్ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియను పూర్తి చేసినట్లు అధికారులు వివరించారు. ఘనశ్యామ్‌దాస్ జెమ్స్ ఉ జ్యూవెల్స్, దాని మేనేజింగ్ పార్టనర్ సంజయ్ అగర్వాల్‌పై సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ పేరిట నకిలీ బ్యాంక్ గ్యారెంటీలు సృష్టించి, వాటిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)లో సమర్పించి నిందితులు 250 కిలోల బంగారాన్ని మోసపూరితంగా పొందారని సీబీఐ ఆరోపించింది. ఈ మోసం బయటకు పొక్కగానే సంజయ్ అగర్వాల్, అతని సోదరులు అజయ్ కుమార్, వినయ్ కుమార్ అప్రమత్తమయ్యారు. పీఎన్‌బీకి తనఖా పెట్టిన హైదరాబాద్ అబిడ్స్‌లోని తమ దుకాణంలో ఉన్న బంగారం మొత్తాన్ని స్థానిక మార్కెట్లో నగదుకు విక్రయించారు. ఈడీ దర్యాప్తులో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. బంగారం అమ్మగా వచ్చిన సొమ్ముతో సంజయ్ అగర్వాల్ 2012 డిసెంబర్‌లో తన భార్య పేరు మీద కొత్త సంస్థను ప్రారంభించాడు. ఆ తర్వాత తన సోదరులు, ఒక ఉద్యోగి పేర్లతో మరో మూడు సంస్థలను ఏర్పాటు చేశాడు. అతని కుటుంబ సభ్యులు, నియంత్రణలో ఉన్న సంస్థల పేర్లతో తెరిచిన పలు బ్యాంకు ఖాతాలలో భారీగా లెక్కల్లో చూపని నగదు జమ అయినట్లు ఈడీ గుర్తించింది. ఇంతటితో ఆగకుండా సంజయ్ అగర్వాల్ 'శ్రీకాంత్ గుప్తా' అనే నకిలీ పేరుతో పాస్‌పోర్ట్ సంపాదించి, పలుమార్లు విదేశాలకు ప్రయాణించాడు. అక్రమంగా సంపాదించిన డబ్బును మళ్లించడానికి అక్కడ కూడా అనేక బ్యాంకు ఖాతాలు తెరిచాడు. దర్యాప్తును మరింత లోతుగా చేయగా, తన ఉద్యోగి అవినాష్ సోనీ పేరుతో ఒక బినామీ ఆస్తిని కొనుగోలు చేసినట్లు తేలింది. ఈ ఆధారాలతో ఈడీ అధికారులు 2022 ఫిబ్రవరి 11న సంజయ్ అగర్వాల్‌ను అరెస్టు చేశారు. అతనికి, అతని కుటుంబ సభ్యులు, బినామీలకు చెందిన 9 స్థిరాస్తులను తాత్కాలికంగా అటాచ్ చేశారు. ఈ ఆస్తుల రికవరీకి సంబంధించి కోర్టును ఆశ్రయించగా, ఐదు ఆస్తులను పీఎన్‌బీకి అప్పగించేందుకు న్యాయస్థానం అనుమతించింది. వీటిలో తెలంగాణలోని రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో ఉన్న ఒక ప్లాట్, వ్యవసాయ భూములు ఉన్నాయి. 2011లో ఎఫ్ఐఆర్ నమోదైనప్పుడు ఈ ఆస్తుల విలువ రూ.2.55 కోట్లు కాగా, ప్రస్తుతం వాటి మార్కెట్ విలువ రూ.16 కోట్లకు చేరడం గమనార్హం.

# గుడి వెనకాలే దుకాణం

ఆధ్యాత్మికతకు నిలయంగా ఉండాల్సిన ఆలయ ప్రాంగణం అక్రమ వ్యాపారానికి వేదికైంది. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని పంచగామ గ్రామ శివారులో ఉన్న ప్రసిద్ధ విఠలేశ్వర స్వామి ఆలయం వెనుక భాగంలో గుట్టుచప్పుడు కాకుండా సాగు చేస్తున్న గంజాయి తోటను ఎక్సైజ్ పోలీసులు రట్టు చేశారు.

ఈ ఘటన స్థానికంగా పెను కలకలం సృష్టించడమే కాకుండా.. భక్తులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. నారాయణఖేడ్ ప్రాంతంలోని విఠలేశ్వర మందిరం వెనుక భాగంలో సుమారు మూడు గుంటల విస్తీర్ణంలో గంజాయి సాగు జరుగుతున్నట్లు ఎక్సైజ్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులకు రహస్య సమాచారం అందింది. దీనిపై నిఘా పెట్టిన అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఎవరికీ అనుమానం రాకుండా బంతి పూల మొక్కల మధ్య అంతర్ పంటగా గంజాయిని సాగు చేస్తున్నారు. దాడుల్లో సుమారు 600 పచ్చి గంజాయి మొక్కలను అధికారులు గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఆలయంలో నిల్వ ఉంచిన ఐదు బస్తాల ఎండు గంజాయిని (సుమారు 15 కిలోలు) స్వాధీనం చేసుకున్నారు. ఈ సోదాల్లో లక్ష రూపాయలకు పైగా నగదుతో పాటు.. గంజాయి సాగుకు సిద్ధంగా ఉంచిన విత్తనాలను కూడా పోలీసులు సీజ్ చేశారు.

ఆలయ అధిపతిగా ఉన్న నాగన్నా మహరాజ్ ఈ అక్రమ సాగుకు ప్రధాన సూత్రధారిగా ఉన్నట్లు విచారణలో తేలింది. భక్తి ముసుగులో గంజాయి సాగు చేస్తూ వ్యాపారం సాగిస్తున్న నాగన్నా మహరాజ్‌ను ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి.. ఈ దందా వెనుక ఇంకా ఎవరెవరి హస్తం ఉందనే కోణంలో అధికారులు లోతుగా విచారణ జరుపుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్తు పదార్థాల నియంత్రణ కోసం కఠినమైన చర్యలు చేపడుతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని పొలాలు, ఇళ్ల వెనుక గంజాయి సాగు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. దేవాలయాలు, పాఠశాలలు వంటి పవిత్ర ప్రదేశాల్లో ఇలాంటి అక్రమ కార్యకలాపాలు జరగడం సామాజిక విలువల పతనాన్ని సూచిస్తోంది. గ్రామస్తులు తమ పరిసరాల్లో జరిగే అనుమానాస్పద చర్యలపై అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు

# చెరువు ఆక్రమణకు చెక్.

ప్రభుత్వ భూములను ఎవరు కబ్జా చేసినా.. హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. హైడ్రా కేవలం హైదరాబాద్‌లోనే పరిమితం కాకుండా.. హైదరాబాద్ వెలుపల కూడా తన పనిని ప్రారంభించింది. అక్రమ కట్టడాలను నేల మట్టం చేస్తూ కబ్జాదారులకు హెచ్చరికలు పంపిస్తోంది. తాజాగా సంగారెడ్డి జిల్లాలో చెరువును కబ్జాదారుల చెర నుంచి కాపాడింది. సంగారెడ్డి జిల్లాలోని తెల్లాపూరులోని మేళ్ల చెరువు ఆక్రమణపై హైడ్రా ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా నిర్వహించిన ప్రజావాణిలో ఇక్కడ ఎఫ్టీఎల్ పరిధిలో ఆక్రమణలు జరిగాయంటూ ఫిర్యాదులు అందాయి. ఆ ఫిర్యాదుల కారణంగా హైడ్రా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి రంగంలోకి దిగింది. ఆక్రమణకు గురైన ప్రాంతంలో బండరాళ్లు, మట్టి పోసి చదును చేసినట్లు హైడ్రా గుర్తించింది. అంతే కాకుండా..చెరువులో నుంచి నీళు రాకుండా ప్రహరీలను నిర్మించినట్లు కూడా హైడ్రా గుర్తించింది. రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు వీటిని నేలమట్టం చేశారు. అంతే కాకుండా.. చెరువు చుట్టూ ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేశారు. మొత్తం 40 ఎకరాల స్థలాన్ని హైడ్రా ఆక్రమణల చెర నుంచి కాపాడింది. అయితే చెరువు భూమిలో అక్రమంగా నిర్మాణాలకు అవకాశం లేదని.. కేవలం రైతులు వ్యవసాయం చేసుకోవడానికి మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించింది. ఇదిలా ఉండగా.. రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేటలోని శబరి హిల్స్‌లో ఏర్పాటు చేసిన లే అవుట్లో హైడ్రా చర్యలు చేపట్టింది. ఓ వ్యక్తి ఇక్కడ లే అవుట్లో 20 ప్లాట్లను ఆక్రమించాడు. తన స్థలంలో నాలా వెళ్తోందనే సాకుతో రహదారులు మూసేసి ప్రహరీ నిర్మించారు. ప్లాట్ల యజమానుల ఫిర్యాదుతో సర్వే నిర్వహించిన హైడ్రా.. ఆక్రమణలను నిర్ధారించి చర్యలు చేపట్టింది. లే ఔట్‌లోకి 4 వేల గజాల వరకు ఆక్రమణ జరిగినట్టు నిర్ధారించుకుని.. అందులోని రహదారులకు ఆటంకంగా ఉన్న ప్రహరీలను హైడ్రా గురువారం తొలగించింది. దీంతో శబరిహిల్స్ లే ఔట్ నివాసితులు ఊపిరి పీల్చుకున్నారు. హైడ్రా కేవలం అక్రమ నిర్మాణాలను కూల్చడమే కాకుండా.. భవిష్యత్‌లో వీటికి శాశ్వత పరిష్కారాలను చూపించే విధంగా చర్యలు చేపడుతోంది.

## మైనర్ కొడుకుపై

# తల్లి పోక్సో కేసు

సమాజంలో చోటు చేసుకునే కొన్ని దారుణాలు చూస్తే కన్నవారిని, తోడబుట్టిన వారిని కూడా నమ్మలేని పరిస్థితి ఏర్పడుతోంది. ముఖ్యంగా ఆడపిల్లల విషయంలో కొందరు విచక్షణ మరిచి జంతువుల్లా ప్రవర్తిస్తున్నారు. అకృత్యాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రభుత్వాలు ఎన్ని కఠిన చట్టాలు తెచ్చినా, ఇలాంటి వికృత చేష్టలు ఆగడం లేదు. తాజాగా హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పరిధిలో సొంత చెల్లి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఒక మైనర్ బాలుడి ఉదంతం వెలుగు చూసింది. కొడుకు ప్రవర్తనతో విసిగిపోయిన తల్లి, తన కుమార్తె రక్షణ కోసం పోలీసులకు ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది. బంజారాహిల్స్ పరిధిలో నివసిస్తున్న ఒక దంపతులకు ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు. వీరంతా మైనర్లే. రెండు నెలల క్రితం భార్యాభర్తలు విడాకులు తీసుకోగా, తండ్రి వేరే జిల్లాకు వెళ్లిపోయాడు. పిల్లలు తల్లి వద్దే ఉంటున్నారు. వీరిలో పెద్ద కొడుకు వయసు 17 ఏళ్లు. గతంలో స్కూల్లో అసభ్యకరంగా ప్రవర్తించాడనే కారణంతో ఐదు నెలల క్రితమే యాజమాన్యం అతడిని స్కూల్ నుంచి పంపించివేసింది. ఇంటికి వచ్చిన తర్వాత కూడా ఆ బాలుడి ప్రవర్తనలో మార్పు రాలేదు. తోబుట్టువు అనే విచక్షణ మరిచి, తన 12 ఏళ్ల చెల్లి పట్ల వికృతంగా ప్రవర్తించడం మొదలుపెట్టాడు. ఈ విషయం గమనించిన తల్లి అతడిని నిలదీసి, పద్ధతి మార్చుకోవాలని మందలించింది.

దాంతో ఆ బాలుడు ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అయితే భవిష్యత్తులో తన కొడుకు వల్ల కుమార్తెకు ఏదైనా ప్రమాదం జరగవచ్చని ఆందోళన చెందిన తల్లి, తన బిడ్డను రక్షించుకోవాలనే ఉద్దేశంతో ధైర్యంగా పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు ఆ మైనర్ బాలుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. మీరు అందించిన సమాచారంలో అక్షర దోషాలను సరిచేసి, అర్థవంతంగా ఉండేలా రూపొందించాను. దీనికి సంబంధించి ప్రభుత్వం కల్పిస్తున్న ఇతర రక్షణ చట్టాల గురించి కానీ, సహాయక కేంద్రాల (ఉదాహరణకు షీ టీమ్స్) గురించి కానీ మీకు ఏమైనా సమాచారం

# కేసీఆర్‌కు సిట్ మరోసారి నోటీసులు

అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మరోసారి నోటీసులు జారీ చేసింది. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరు కావాలని 160 సీఆర్పీసీ కింద ఈ నోటీసులు ఇచ్చారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా, హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలోనే విచారణ జరపనున్నట్లు సిట్ స్పష్టం చేసింది. ఇటీవల గురువారం సిట్ తొలిసారి నోటీసులు జారీ చేయగా, మున్సిపల్ ఎన్నికల ప్రచారం, అభ్యర్థుల ఖరారు అంశంలో బిజీగా ఉన్నందున మరో తేదీ కేటాయించాలని కేసీఆర్ కోరారు. ఇందుకు సిట్ అంగీకరించింది. అయితే, తనను ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లోనే విచారించాలని ఆయన చేసిన విజ్ఞప్తిని మాత్రం సిట్ అధికారులు తిరస్కరించారు. న్యాయ నిపుణుల సలహా మేరకు, నందినగర్‌లోని అధికారిక నివాసంలోనే విచారణ జరపాలని నిర్ణయించి, శుక్రవారం రెండోసారి నోటీసులు అందజేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులు, న్యాయమూర్తులు, ప్రముఖుల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేశారన్న ఆరోపణలపై 2024లో పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఈ కేసు నమోదైంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఇప్పటికే పలువురు పోలీసు ఉన్నతాధికారులతో పాటు బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు, సంతోష్ రావులను సిట్ విచారించి వారి వాంగ్మూలాలను నమోదు చేసింది. ఇప్పటివరకు సేకరించిన ఆధారాలు, నమోదు చేసిన వాంగ్మూలాల ఆధారంగా ఈ కేసులో కేసీఆర్‌ను విచారించడం కీలకమని సిట్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆదివారం జరగనున్న విచారణ తెలంగాణ రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఇరిగేషన్ శాఖను బీఆర్ఎస్ సర్వనాశనం చేసింది

ఢిల్లీ, జనవరి 30 బీఆర్ఎస్ నేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరిగేషన్ శాఖను బీఆర్ఎస్ సర్వనాశనం చేసిందని ధ్వజమెత్తారు. ఢిల్లీ సీడబ్ల్యూసీ మీటింగ్ గురించి మాజీ మంత్రి హరీశ్‌రావు తెలుసుకొని మాట్లాడితే బాగుండేదని హితవు పలికారు. నీటి వాటాలపై చర్చలకు తాము సిద్ధమేనని సవాల్ విసిరారు. తెలంగాణకు రావాల్సిన నీళ్ల హక్కులను వదులుకునే ప్రస్తక్తే లేదని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీ సీడబ్ల్యూసీ మీటింగ్‌లో మంత్రి ఉత్తమ్ పాల్గొన్నారు. ఈ సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పోలవరం- నల్లమల ప్రాజెక్టుపై చర్చకు తెలంగాణ అధికారులు ఒప్పుకోలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చిచెప్పారు. పోలవరం- నల్లమల సాగర్‌కు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి అనుమతి ఇవ్వలేదని ఈరోజు సమావేశంలో చెప్పారని ప్రస్తావించారు. గత కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో ఇరిగేషన్‌కు రూ.1.84 లక్షల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే నీటి వాటాల పంచాయితీ వల్ల అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పుకొచ్చారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణకు రావాల్సిన నీటి వాటాల్లో నష్టం జరిగిందని తెలిపారు. కృష్ణా, గోదావరి నదీ జలాల తెలంగాణ ప్రభుత్వం చుక్క నీరు వదలుకోదని స్పష్టం చేశారు. తెలంగాణ నీటి హక్కుల కోసం సర్వశక్తులు ఒడ్డుతూ పోరాటం చేస్తున్నామని వివరించారు. నీటి వాటాల కోసం అన్ని రకాల పోరాటాలు చేస్తున్నామని వెల్లడించారు. పోలవరం – బనకచర్లపై కోర్టులో సూట్ వేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# ఢిల్లీ కేంద్రంగా తెలంగాణకు ద్రోహం

హైదరాబాద్, జనవరి 30: సీడబ్ల్యూసీ సమావేశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఇది తెలంగాణకు 'మరణ శాసనం' లాంటిదని, గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేసే ప్రయత్నమని ఆరోపించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఈ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు సహకరిస్తున్నారని, ప్లాన్ ప్రకారమే నల్లమల్ల సాగర్, బనకచర్లకు సహాయం చేస్తున్నారని ఆరోపించారు. గోదావరి బనకచర్లను ఆపితేనే ఢిల్లీ మీటింగ్‌కు వెళ్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ అన్నారని.. మరి ఇప్పుడెందుకు వెళు న్నారని ప్రశ్నించారు. నీటిపారుదల, జల వనరుల సలహాదారు ఆదిత్యనాథ్ దాస్.. తెలంగాణ ప్రాజెక్టులకు అడ్డుపడ్డ వ్యక్తి అని, ఈ సమావేశానికి ఆయన ఎలా నాయకత్వం వహిస్తారని ప్రశ్నించారు. నికార్సైన తెలంగాణ ఇంజనీర్ దొరకలేదా అని ధ్వజమెత్తారు.

ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారో అర్థం కావడం లేదని, ఢిల్లీలో తెలంగాణ నీటి హక్కులను అప్పజెప్పే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఢిల్లీ కేంద్రంగా తెలంగాణకు ద్రోహం జరగబోతోందని ఆరోపించారు. కావాలనే సుప్రీం కోర్టులో చెల్లని రిట్ పిటిషన్ వేశారని, గోదావరి జలాల అక్రమ తరలింపుపై ప్రభుత్వాన్ని అప్రమత్తం చేస్తూనే ఉన్నామని చెప్పారు. ముల్లు కర్రతో పొడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.

# డిప్యూటీ సీఎంగా సునేత్ర పవార్

ముంబై: మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మరణించడంతో ఆయన భార్య, రాజ్యసభ సభ్యురాలు సునేత్ర పవార్ కొత్త డిప్యూటీ సీఎం కానున్నారు. ఎన్‌సీపీ జాతీయ అధ్యక్షుడిగా ఆ పార్టీ సీనియర్ నేత ప్రఫుల్ పటేల్ పగ్గాలు చేపడతారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా సుదీర్ఘకాలం పనిచేసిన అజిత్ పవార్ చేతిలో ఆర్థిక, ప్రణాళిక, ఎక్సైజ్ శాఖలు కూడా ఉన్నాయి. ఎన్‌సీపీ వర్గాల సమాచారం ప్రకారం. ఎన్‌సీపీ శాసనసభా పక్షం సమావేశం శనివారం జరుగుతుంది. ఈ సమావేశంలో సునేత్రను శాసనసభాపక్ష నేతగా ఎన్నుకుంటారు. అనంతరం ముంబై రాజ్‌భవన్‌లో శనివారం మధ్యాహ్నం డిప్యూటీ సీఎంగా ఆమె ప్రమాణస్వీకారం చేస్తారు. ప్రమాణస్వీకార కార్యక్రమానికి రాజ్‌భవన్‌లో ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరోవైపు, ఎన్‌సీపీ రెండు వర్గాలు (ఎన్‌సీపీ, ఎన్‌సీపీఎస్పీ) విలీనం అవుతాయనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. రెండు వర్గాలు ఏకం కావాలన్నదే అజిత్ పవార్ చివరి కోరిక అని అజత్ పవార్ సన్నిహితుడు కిరణ్ గుజర్ తెలిపారు. ఈ క్రమంలో అజిత్ పవార్ చేతిలోని కీలక శాఖలను తమ పార్టీకే కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌ను ఎన్‌సీపీ కీలక నేతలు ప్రఫుల్ పటేల్, ఛగన్ భుజ్‌బుల్ శుక్రవారంనాడు కలుసుకున్నారు.

# మా అక్క మాట్లాడటం లేదు

నిజామాబాద్, జనవరి 26: నిజామాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తూ గంజాయి స్మగ్లర్ల దాడిలో గాయపడ్డ ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య ఉదంతం అత్యంత బాధాకరం. విధి నిర్వహణలో ఒక మహిళా కానిస్టేబుల్‌పై ఇలాంటి దాడి జరగడం సభ్య సమాజాన్ని కలిచివేస్తోంది. ప్రస్తుతం సౌమ్యకు వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. సౌమ్య ఆరోగ్య పరిస్థితిపై ఆమె సోదరుడు శ్రవణ్ మీడియాతో మాట్లాడారు. ఈనెల 23న మా అక్క ప్రమాదానికి గురైందని ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య సోదరుడు శ్రవణ్ తెలిపారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడుతూ.. ఇంటికి రావడానికి టైం పడుతుందని.. టెన్షన్ పడొద్దని చెప్పి ఇంటి నుంచి వెళ్లిందన్నారు. ప్రమాదం అయ్యాక వేరొకరు కాల్ చేసి చెప్పారని తెలిపారు. మా అక్క ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం చాలా విషమంగా ఉందని, వెంటిలేటర్ మీద ఆమె చికిత్స పొందుతోందని చెప్పుకొచ్చారు. ఆర్థిక పరంగా అండగా ఉంటామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తమ కుటుంబానికి భరోసా కల్పించారని శ్రవణ్ తెలిపారు. ప్రభుత్వం.. అక్క వైద్యానికి అన్ని విధాలా సహకరిస్తుందని హామీ ఇచ్చారన్నారు. రెండు నెలలు ప్రిపేర్ అయి సౌమ్య కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించిందని.. ఎప్పుడూ డ్యూటీ కోసం ఆలోచిస్తూనే ఉండేదని వివరించారు. తమ అక్కకు వచ్చిన పరిస్థితి ఇంకెవరికి రాకూడదని ఆవేదన చెందారు. నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. నాందేడ్ నుంచి గంజాయి తరలిస్తున్నారనే సమాచారం మేరకు ఎక్సైజ్ సిబ్బంది మాధవనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు చేపట్టారని సోమిరెడ్డి తెలిపారు. అనుమానస్పదంగా స్విఫ్ట్ డిజైర్ వాహనం ఆగినట్టుగా ఆగి కానిస్టేబుల్ సౌమ్యను ఢీకొట్టిందని వెల్లడించారు. ఈ ఘటనలో ఇప్పటికే ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నామని, మరో ముగ్గురు నిందితుల కోసం గాలిస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం.. సౌమ్య ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెబుతున్నారని సోమిరెడ్డి తెలిపారు. మరో 48 గంటలు అబ్జర్వేషన్‌లో ఉంచాలని వైద్యులు చెప్పారన్నారు. చికిత్సలో భాగంగా ఇప్పటికే ఆమె ఒక కిడ్నీని తొలగించారని.. ప్రమాదంలో శరీరంలో పక్కటెముకలు విరిగిపోయాయని వివరించారు.

ఐదు టీమ్‌లతో నిందితుల కోసం గాలిస్తున్నామని చెప్పుకొచ్చారు. పరారీలో ఉన్న నిందితులను త్వరలోనే పట్టుకుంటామని హెచ్చరించారు. నిందితులపై గతంలో కేసులు నమోదయ్యాయని తెలిపారు. నిందితులందరినీ నిర్మల్ వాసులుగా గుర్తించామని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పేర్కొన్నారు.

# జాతీయభాష హిందీతో జాతీయత నిర్మాణం

**– కాంప్లెక్స్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్...**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 30 జాతీయభాష హిందీ ద్వారా విద్యార్థులలో జాతీయభావాలు పెంపొందుతాయని, దేశభక్తి కలిగిన ఉత్తమ పౌరులుగా వారు ఎదుగుతారని తాట్లావాయి కాంప్లెక్స్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్ అన్నారు. జడ్పీహెచ్ఎస్ తాట్లావాయి పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన హిందీ ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. హిందీ భాష దేశవ్యాప్త ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, భిన్న భాషలు, సంస్కృతులు కలిగిన భారతదేశాన్ని ఒక్కటిగా కట్టిపడేసే శక్తి హిందీకి ఉందని పేర్కొన్నారు. ఆరవ, ఏడవ తరగతి విద్యార్థులకు హిందీ వర్ణమాల, గుణితాలు పటిష్టంగా నేర్పి, వారు ఎనిమిదో, తొమ్మిదో, పదవ తరగతులకు వచ్చేసరికి హిందీని స్పష్టంగా చదివే స్థాయికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇది విద్యార్థుల భాషా నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా జాతీయ చైతన్యాన్ని బలపరుస్తుందని తెలిపారు. జాతీయభాష అభివృద్ధి బాధ్యత ప్రతి హిందీ ఉపాధ్యాయుడిపైనే ఉందని, అందరూ సమిష్టిగా కృషి చేసి హిందీ భాష ఔన్నత్యాన్ని విద్యార్థులకు చేరువ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు హిందీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, రీసోర్స్ పర్సన్స్ వసంతరావు, సయిాద్ పాషా, సి.ఆర్.పి



నూతికట్ల సత్యనారాయణ, రాపర్తి నర్సయ్య, మ్యాకల శంకరయ్య, మోర నరహరి, జంగిలి రాజేశం, నారాయణ, కూరగాయల సురేష్, గంగాధర్, రమేష్, మల్లేషం, యశోద, సదా లక్ష్మీ, ధనలక్ష్మి, స్వప్న, పద్మజా, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్‌గా ఆశీర్వదించండి
# అభివృద్ధి చేసి చూపిస్తా

**– 6వ వార్డు అభ్యర్థి నాప రేణుక శివ**



కల్వకుర్తి, జనవరి 30:వార్త మిర్రర్ ప్రతినిధి:– కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల లో బీజేపీ పార్టీ తరఫున 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నాప రేణుక శివ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."నన్ను కౌన్సిలర్‌గా ఆశీర్వదిస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తాను" అని అన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, పారదర్శక పాలన అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంగ్య నాయక్ స్టేట్ కౌన్సిల్ సభ్యులు మాడుగుల్ మండల్ అధ్యక్షుడు పెద్దయ్య యాదవ్, బీజేపీ కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుర్రాల రాంభూపాల్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ అధ్యక్షుడు గన్నోజు బాబీ దేవ్, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్లను సజావుగా
# సాగే విధంగా చూడాలి

- ఎన్నికల ప్రవర్తన నియమావాళిని పాటించాలి
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 30 శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాలిటీలో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసి నామినేషన్ ఫారాలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆయా వార్డులకు దాఖలైన నామినేషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించి వెంట వెంటనే రోజు వారీగా టీ. పోల్ యాప్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించుటకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ పరిశీలనలో రాయికల్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు, రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై ప్రజలకు
# అవగాహన కార్యక్రమం




మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్‌లోని 100 ఫీట్ రోడ్‌లో ఉన్న ప్రమాదాలకు గురయ్యే ప్రాంతంలో శుక్రవారం రోడ్డు భద్రతపై ప్రజల అవగాహన కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ గుడ్ సమారిటన్ పథకం గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఏడీసీపీ జి. హన్మంతరావు, ఏసీపీ కె. చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి వెంటనే సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారికి గుడ్ సమారిటన్ పథకం కింద రూ. 5వేల నగదు బహుమతి, చట్టపరమైన రక్షణ ఉంటుందని తెలిపారు. ప్రజలు భయపడకుండా ముందుకు వచ్చి ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## రాయికల్ మండల
# స్థాయి సీ. ఎం.కప్ క్రీడల ప్రారంభం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 30 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో రాయికల్ మండల స్థాయి సి.ఏం.కప్ క్రీడలను ఎంపిడిఓ. చిరంజీవి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిడిఓ చిరంజీవి మాట్లాడుతూ సి. ఎం.కప్ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి మన మండలం జిల్లా స్థాయిలో బహుమతులు సాధించి రాష్ట్ర స్థాయి లో పాల్గొనాలని అన్నారు. అదే విధంగా ఎంపీఓ. సుష్మ మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసికోల్లసం శారీరక దృఢత్వం పెంపొందిందని అన్నారు. అల్లీపూర్ గ్రామ సర్పంచ్ ఎంబరీ గౌతమి వెంకటేష్ మాట్లాడుతు క్రీడలు ఆడడం ద్వారా విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో ఉంటారని అన్నారు. వాలీ బాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ.రాఘవులు, గ్రామ కార్యదర్శి శేఖర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, పిడి.లు కృష్ణప్రసాద్, రాజగోపాల్, సుజాత, ప్రతాప్, గంగాధర్, సుప్రియ లు పాల్గొన్నారు.

## రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఓటు హక్కు
# వినియోగించుకున్న సీనియర్ అడ్వకేట్

**– సందుపట్ల రామ్ సాగర్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుల పదవులకు శుక్రవారం సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కమిటీ పర్యవేక్షణలో జరిగిన ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న సీనియర్ అడ్వకేట్ సందుపట్ల రామ్ సాగర్, ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ ఎన్నికలకు రిటర్నింగ్ అధికారి హైకోర్టు రిటైర్డ్ న్యాయవాది జస్టిస్ యతిరాజులు నేతృత్వంలో జరిగాయి అని తెలిపారు

## యలమంచి ఉదయ్ కిరణ్
## జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : సామాజిక మార్పు దిశగా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ అంకితభావం తోసామాజిక సంక్షేమం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నిరంతర ప్రజాసేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సమాజంలో కీలక పాత్ర పోషిస్తూ తన అంకితభావాన్ని మరోసారి చాటింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉదయ్ కిరణ్ జన్మదిన సందర్భంగా అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రజానీకం వారి ట్రస్ట్ నిరంతరం నిర్వహిస్తున్న ప్రజా సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, పల్లె నుంచి పట్టణ స్థాయి వరకు సామాజిక సేవలో ఆదర్శంగా నిలుస్తోందని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన యలమంచి ఉదయ్ కిరణ్ ట్రస్ట్ సభ్యులు శ్రీ గోకినపల్లి రమేష్ ట్రస్ట్ చేపడుతున్న విస్తృత సేవా కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా మియాపూర్ డివిజన్ పరిధిలో చలివేంద్రాల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, జియోమెట్రీ బాక్సుల పంపిణీ, వృద్ధాశ్రమాల్లో ఫలాల పంపిణీ, అనాథాశ్రమాల్లో అన్నదానం, ఉచిత వైద్య శిబిరాలు (మెగా మెడికల్ క్యాంపులు) ద్వారా ఉచిత వైద్య పరీక్షలు, మందులు, డయాగ్నస్టిక్ సేవలు, ఉచిత కంటి పరీక్ష శిబిరాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మందుల పంపిణీ వంటి కార్యక్రమాలను వివరించారు. అలాగే వికలాంగ పిల్లలకు సహాయ కార్యక్రమాలు, వికలాంగులకు ఆహారం మరియు పుస్తకాల పంపిణీ, పేద కుటుంబాలకు బెడ్‌షీట్‌ల పంపిణీ, విద్యార్థులకు ఆర్థిక సహాయం, యువత క్రీడలకు ప్రోత్సాహం ఇచ్చేలా అవార్డులు, క్రీడా సామగ్రి పంపిణీ, మహిళా దినోత్సవ వేడుకలు, సామాజిక అవగాహన కోసం క్యాలెండర్ పంపిణీ, జిహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు, ఫ్రంట్‌లైన్ సిబ్బందికి ఆహార పంపిణీ, వేసవి కాల ఉపశమన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజానికి అందిస్తున్న విశిష్ట సేవలకు గాను యలమంచి ఉదయ్ కిరణ్ కి సేవా రత్న నేషనల్ అవార్డు, సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్, ప్రెస్ వింగ్స్ క్లబ్ అందించిన బెస్ట్ అచీవ్‌మెంట్ అవార్డు, డా. ఏ.పీ.జే. అబ్దుల్ కలాం జాతీయ సేవా రత్న పురస్కారం వంటి అనేక ప్రతిష్టాత్మక అవార్డులు లభించాయని ఈ సందర్భంగా తెలిపారు. సామాజిక సేవతో పాటు పార్టీ కార్యక్రమాల్లో కూడా ట్రస్ట్ సభ్యులు చురుకుగా పాల్గొంటున్నందుకు నాయకులు ప్రశంసలు వ్యక్తం చేస్తూ, సంస్థాగత నాయకత్వం మరియు సామాజిక బాధ్యతలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న యలమంచి ఉదయ్ కిరణ్ సేవలను కొనియాడారు. మియాపూర్ ప్రజలు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కామినేని వాసు, కే.వి. రావు, రాహుల్, కృష్ణ, గోకినపల్లి రమేష్, వంశీ, ప్రవీణ్, సాయి, రత్నచారి, వినోద్, వినయ్, సాయి నిఖిల్, రాజేష్, శివ, ఢిల్లీ సాయి, గోపీ, ప్రసాద్, రాజు, గురువు, దేవేందర్, నాని, దినేష్ గౌడ్, కార్తిక్, కేశవ రావు, మూర్తి గారు, శ్రీకాంత్, సరార్, నరేష్, స్వామి, అనిల్, భాస్కర్, నాయుడు, సత్య, పండు, విశాల్, సాయి, వాసు, శంకర్, సుబ్బారాయుడు, గోపీనాథ్, సుబ్బారెడ్డి, రత్నాకర్, వెంకటేశ్వర రావు, వీరభద్ర రావు, వెంకట్ నాయుడు, నవీన్, బలమురళి, శ్రీనివాస్, చిరంజీవి, సతీష్, సుబ్బు, ధర్మ, శ్రీకాంత్ రెడ్డి, ప్రణీత్, శ్రీకాంత్ కొమ్మినేని, రవి, హనుమంత్, గీత గారి, రామ, కోటేశ్వర రావు, శివాజీ, బుచ్చిబాబు, వంశీ కృష్ణ, సర్దార్, హరి, అరవింద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సందర్శకులను
# ఆకట్టుకుంటున్న గాంధీ శిల్ప బజార్



మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో చత్తీస్గర్ఢ్ రాష్ట్రం వారు నిర్వహిస్తున్న గాంధీ శిల్ప బజార్ కి సందర్శకులనుండి మంచి స్పందన వస్తుంది. ఆర్టిఫిషల్ జ్యువలరీ, మెటల్ జ్యువలరీ, మూరల పెయింటింగ్ జ్యువలరీ, టెర్రకోట జ్యువలరీ, గోండ్ పెయింటింగ్ , డ్రెస్ మెటీరియల్స్, చీరలు మరెన్నో అందుబాటులో ఉన్నాయి. శుక్రవారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కథక్ మరియు కూచిపూడి నృత్యాలు అలరించాయి. శ్రీమతి యోగిని శిష్య బృందం కథక్ నృత్య ప్రదర్శనలో గణేష్ వందన, కృష్ణ భజన, దుర్గ దేవి, స్తుతి, తరణ, త్రివత్, తుమరి, సర్గం, కృష్ణ వంద అంశాలను షనాయా, అనన్య, సాయిని, అన్వి, శాన్వి, రూపాలు, సుచిస్మితా, భవ్య, మిహిక, అనేక, వాణి, ఈషా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. శ్రీమతి భావన దీప్తి గారి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో శ్లోకాలు, జతిస్వరం, గణపతి ప్రార్థన, శబ్దం, అన్నయ్య కీర్తనలు, తరంగం , తిల్లాన అంశాలను కళాకారులూ పూర్వి స్కంద, సంజన, రక్షాకరీ, చరిత, అక్షయ లక్ష్మి, సాచి, ప్రియాంక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## లంబాడి హక్కుల పోరాట సమితి
## ఆధ్వర్యంలో గెలిచిన,సర్పంచ్ లకు ఘన సన్మానం



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నూతనంగా గెలిచినటువంటి బంజారా సర్పంచ్ లకు మరియు ఓడిపోయిన సర్పంచ్ లకు మరియు ఉప సర్పంచ్ లకు కమిటీ తరఫున ఘన సన్మానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపోటములు సహజం గెలిచినవారు గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఓడిన వారు కూడా గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అందరు కలిసి గ్రామంలో విద్య, ఆరోగ్యం పారిశుద్ధ్యంపై దృష్టి సారించి తండాల అభివృద్ధికి పాటుపడలని కొనియాడారు, అలాగే ఫిబ్రవరి 15 సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీని ఎన్నుకోవడం జరిగింది, ప్రతి గ్రామంలో సేవలాల్ మహారాజ్ బోగ్ బండార కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,మండల నాయకులు, మండలంలోని బంజారా సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహణ..
## స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ముజఫర్ అహ్మద్ నగర్ లో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నైపుణ్య డాక్టర్స్ రోగనిర్ధారణలు రక్త పరీక్షలు, కంటి, దంత వివిధ సమస్యలపై పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎముకల నైపుణ్య డాక్టర్, ప్రసూతి నైపుణ్య డాక్టర్స్, కంటి, పంటి వైద్య నిపుణులు మరియు జనరల్ మెడిసిన్ డాక్టర్స్ సమస్త ప్రతినిధులు ఎంసిపిఐయు గ్రేటర్ హైదరాబాద్ సహాయకార్యదర్శి తుడుం అనిల్ కుమార్ బస్తీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# శుభ్రత కనుమరుగు.. మురికి కాలువలో పేరుకుపోయిన చెత్త చెదారం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 30 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ఒకటవ వార్డులో పురపాలక సంఘం అధికారుల నిర్లక్ష్యంతో మురికి కాలువల్లో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడం, పూడిక తీయకపోవడంతో అవి నిండి కంపుకొడుతున్నాయి. ఈ సమస్య వల్ల దోమలు పెరిగి, దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, అలాగే వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. అధికారులు పారిశుద్ధ్య పనులను సరిగ్గా పట్టించుకోకపోవడం వల్ల ఈ పరిస్థితి నెలకొందని కాలనివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్టిఐ చట్టాన్నిపకడ్బందీగా అమలు చేయాలి

**– ఆర్టీఐ రక్షక్ ఎల్బీనగర్ ఇంచార్జ్ సంగిశెట్టి ధనుంజయ నేత**



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 30 : సమాచార హక్కు చట్టం–2005ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పకడ్బందీగా అమలు చేయాలని ఆర్టీఐ రక్షక్ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ సంగిశెట్టి ధనుంజయ నేత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎల్బీనగర్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీఐ చట్టం అమలు రోజురోజుకు బలహీనపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆర్టీఐ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, స్వయంచాలక సమాచారం వెల్లడి (సెక్షన్ 4(1)(బీ)) తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు. అలాగే అన్ని శాఖల్లో పిఐఓ/ఏపి ఐఓ లను పూర్తి స్థాయిలో నియమించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని, దరఖాస్తు వచ్చిన 30 రోజుల్లో ఇవ్వని సమాచారం అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామస్థాయి వరకు ప్రజలకు ఆర్టీఐపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని, చట్ట అమలును పర్యవేక్షించేందుకు ఆర్టిఐ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులను నియామించాలాని విజ్ఞప్తి చేశారు.

# పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నుల పంపిణీ




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 30 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మహితాపూర్ లో సహృదయు ఫౌండేషన్ ఆధ్వర్యం లో గంగుల శ్రీనివాస్ సారిక దంపతుల 12వ పెళ్లి రోజు సందర్భంగా మహితాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 40 పరీక్ష ప్యాడ్స్ పెన్నుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, ఉపాధ్యయులు గంగరాజం, నర్సయ్య లు, ఫౌండేషన్ సభ్యులు గంగుల శ్రీనివాస్, మహేష్, వెంకటేష్, అభి, రాజు, రాము, తది తరులు పాల్గొన్నారు.

# తార్నాకలో ఘనంగా కస్తూరి బాయి సంస్మరణ సభ

**– పేదలకు చీరల పంపిణీ.. అన్నదాన కార్యక్రమం**



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 30.. తార్నాక డివిజన్ సీనియర్ నాయకులు ఆకుల నాగభూషణం, ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం తార్నాకలో ఘనంగా ఆకుల కస్తూరిబాయి సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి పేద మహిళలకు చీరల పంపిణీ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మ ఆకుల కస్తూరిబాయిని స్మరిస్తూ సేవా కార్యక్రమాలను నిర్వహించడం ప్రతి సంవత్సరం ఆనవాయితీగా చేస్తున్నామని తెలిపారు. ఆమె పేరుతో పేదలకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, బిజెపి సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, కృష్ణమూర్తి, ఆకుల శ్రీనివాస్ ఆకుల మాధవి, కాంగ్రెస్ నాయకులు జీడి అమర్నాథ్ గౌడ్, బిజెపి నాయకులు పోచయ్య యాదవ్, శ్రీనివాస్ చారి తో పాటుపలువురు పాల్గొన్నారు.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 30 జగిత్యాల పట్టణశీ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 30.01.2026, మాఘ మాసం, శుక్ల పక్షం, శుక్రవారం ద్వాదశి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు ఉషారాణి, రమ్య, స్మితారాణి, విజేత, సునీత, గంగవ్వ, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ మున్సిపాలిటీ 20వ వార్డు అభ్యర్థిగా నామినేషన్

**– నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేసిన కొంద్ర మల్లేశ్వరి**




దేవరకొండ జనవరి 30 వార్త మిర్రర్ : సాధారణ ఎన్నికలు 2026 లో భాగంగా దేవరకొండ మున్సిపాలిటీ 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శ్రీమతి కొంద్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ దంపతులు శుక్రవారం నాడు మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారి లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ దంకా మొగిస్తుందని, ప్రజలు అభివృద్ధి చేసేటటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికే మళ్ళీ పట్టం కడతారని వారు తెలిపారు.

# ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు మద్దతు పలికిన లాలాపేట్ కాంగ్రెస్ నాయకులు



సికింద్రాబాద్, జనవరి 30 వార్త మిర్రర్ ...సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు మద్దతుగా తార్నాక డివిజన్ నాయకులు నిలిచారు. కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేపట్టిన నిరసన (రీలే నిరాహార దీక్ష) కు మద్దతుగా లాలాపేట్ తార్నాక డివిజన్ నుంచి కాంగ్రెస్ నాయకులు వెళ్లి సంఘీభావం తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో ప్రముఖ న్యాయవాది నూతన క్రాంతి, కిషోర్ యాదవ్ మాజీ సికింద్రాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, వినోద్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# విశ్వ లింగాయత్ ట్రస్ట్ డైరీ ఆవిష్కరణ



హైదరాబాద్, వార్త మిర్రర్ హిమాయత్ నగర్ డివిజన్ లోని విశ్వ లింగాయత్ సిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ ఆధ్వర్యంలో విశ్వ లింగాయత్ ట్రస్ట్ డైరీ ఆవిష్కరించారు. ఈ డైరీ ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా భాగ్యనగర్ ఉత్సవ సమితి కన్వీనర్ కొయ్యడ నర్సింగ్ గౌడ్, బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ కే బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. వీరశైవ లింగాయత్ హైదరాబాద్ మహానగర గౌరవాధ్యక్షులు ఉమామహేశ్వర్ వీర శైవ బసవ ధర్మ డైరీ ని అందుకున్నారు.

# తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

**– పోస్ట్ ఆఫీస్ ఉద్యోగుల భారీ నిరసన**




సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 30: నగరవ్యాప్తంగా పోస్ట్ ఆఫీస్‌లల్లో పనిచేస్తున్న పోస్ట్ మెన్, మల్టీ టాస్కింగ్ స్టాఫ్ (ఎంటీఎస్) ఉద్యోగుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సికింద్రాబాద్ డివిజన్ ప్రెసిడెంట్ అశోక్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్, నేషనల్ యూనియన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్, భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న హైదరాబాద్ హెడ్ క్వార్టర్స్ రీజియన్ కార్యాలయం ఎదుట శుక్రవారం సాయంత్రం భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి నగరవ్యాప్తంగా ఉన్న పోస్టల్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, పోస్ట్ ఆఫీస్‌లలో ఉద్యోగులకు సరైన మౌలిక సదుపాయాలు లేవని ఆరోపించారు. చాలా డెలివరీ సెంటర్లలో త్రాగునీరు, టాయిలెట్ సౌకర్యాలు, ఉద్యోగులు కూర్చునే వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. పోస్ట్ ఆఫీస్‌లలో సరిపడా సిబ్బంది లేకపోవడంతో పని ఒత్తిడి తీవ్రమైందని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. లీవ్ అండ్ ఖాళీ పోస్ట్ మెన్, ఎంటీఎస్ పోస్టులకు సబ్స్టిట్యూట్లను తక్షణమే నియమించాలని, ఇప్పటికే పనిచేస్తున్న సబ్స్టిట్యూట్లకు బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. డైరెక్టరేట్ ఆదేశాల ప్రకారం పని సమయాలను కచ్చితంగా అమలు చేయాలని, పోస్ట్ మెన్, ఎంటీఎస్‌లకు సంబంధించిన పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆదివారం సెలవు దినం అయినప్పటికీ బలవంతంగా పని చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్యాయమైన పని భారం పెంపు విధానాలను తక్షణమే నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తమ డిమాండ్లను పరిష్కరించని పక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు వెయ్యి మంది ఉద్యోగులతో కలిసి ఇందిరా పార్క్‌లోని ధర్నా చౌక్ వద్ద భారీ ధర్నా కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీజేసీఏ నాయకులు ఎం. మధుసూదన్ రావు, కృష్ణ, షేక్ లాల్ మియా, మొహమ్మద్, వై. ప్రసాద్, శ్రీనివాస చారి, డివిజన్లకు చెందిన డివిజనల్ ప్రెసిడెంట్లు, కార్యదర్శులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ ఎలా?

గద్దర్ జయంతి జనవరి 31కి సంబంధించి జనవరి 27న సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గద్దర్ ఫౌండేషన్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించింది. తెలంగాణ వాది పాశం యాదగిరి సహా అనేకమంది తెలంగాణ ఉద్యమ జర్నలిస్టులు ఈ కార్యక్రమానికి వచ్చారు. తెలంగాణ ఉద్యమకారుడు కేశవరావు జాదవ్ జయంతి సభ కూడా ప్రెస్‌క్లబ్ ఆవరణలోనే మరో హాలులో జరుగుతున్నది. మా కార్యక్రమం తర్వాత జాదవ్ జయంతి కార్యక్రమంలో కూడా పాల్గొనాలని పాశం యాదగిరి అందరినీ పురమాయించారు. దాంతో నేను జాదవ్ జయంతి సమావేశంలోనూ పాల్గొన్నాను. ఆ కార్యక్రమంలో పాశం యాదగిరి, విమలక్క, విఠల్ తదితరులంతా తెలంగాణవాదులకు జరుగుతున్న విస్మరణ, వివక్ష గురించి ఆవేశంగా ప్రసంగించారు. త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణ తెర్లు అవుతున్నదనీ, తెలంగాణ అస్తిత్వాన్ని నిలబెట్టుకోకుంటే తిరిగి వలసాధిపత్యంలోకి వెళ్తుందనీ ఆవేదన చెందారు. తెలంగాణ అస్తిత్వాన్ని నిలుపుకునేది ఎట్లా? అనేది గంభీరమైన ప్రశ్న. ఆరు దశాబ్దాల పోరాటాలు, త్యాగాల ఫలం తెలంగాణ. రాష్ట్ర సాధన కల నెరవేరాక, రాష్ట్ర సాధనోద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన పార్టీని తెలంగాణ ప్రజలంతా ఆదరించారు, అందలమెక్కించారు. పదేండ్లు అధికారంలో ఉన్న ఆ పార్టీ ప్రజల ఆశలు, ఆకాంక్షల మేరకు పాలన అందించక పోవటంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. మరీ ముఖ్యంగా తెలంగాణ కోసం నిస్వార్థంగా, త్యాగపూరితంగా పనిచేసిన తెలంగాణవాదులను, ఉద్యమకారులను నాటి పాలకులు నిర్లక్ష్యం చేశారు. గద్దర్, అందెశ్రీ, కేశవరావు జాదవ్ లాంటి తెలంగాణ వాదులు, ఇందుకోసమేనా తెలంగాణ తెచ్చుకున్నది అని వాపోయే దుస్థితి ఏర్పడింది. పాలకుల నియంతృత్వ పోకడలతో విసిగి వేసారిన కళాకారులు 'ఎవని పాలైందిరో తెలంగాణ' అని ఆవేదనతో, కన్నీటితో పాడుకున్నారు. దాంతో ఉద్యమ పార్టీగా అధికారం చలాయించిన పార్టీని చిత్తుగా ఓడించి తెలంగాణ ప్రజలు మరో పార్టీని గెలిపించారు. ఓ సామాజికవేత్త అన్నట్లు ఎన్నికల జూదంలో పార్టీలు గెలుస్తుంటే, ప్రజలు మాత్రం పదేపదే ఓడిపోతున్నారు.

తెలంగాణ వాదాన్ని నెత్తినెత్తుకొని త్యాగాలు చేసిన గద్దర్, కేశవరావు జాదవ్ లాంటి వారు ఏ పదవినీ, అధికారాన్నీ కోరుకోలేదు. ప్రజల ఆశలను, ఆకాంక్షలను ఎత్తిపడుతూ జీవితాంతం తెలంగాణ కోసం పరితపించారు. వారి త్యాగఫలమైన నేటి తెలంగాణలో ఎవరు అధికారంలో ఉన్నా, అది ఏ రంగు పార్టీ అయినా తెలంగాణ వాదులను గౌరవించటం ప్రథమ కర్తవ్యంగా ఉండాలి. చివరి ఊపిరి దాకా తెలంగాణ కోసం జీవించిన వారిని గుర్తించి గౌరవించటం, మన బాధ్యత. ఈ క్రమంలో వారి త్యాగాలను చిరస్థాయిగా నిలిపేందుకు వారి పేర్లను కొన్ని సంస్థలకు, వ్యవస్థలకు పెట్టి గౌరవించుకోవటం సముచితం. ఈ నేపథ్యంలోనే, ఇటీవల కన్నుమూసిన అందెశ్రీ పేరిట ప్రభుత్వం ఘట్‌కేసర్ సమీపాన ఓ స్మృతివనం నిర్మాణాన్ని తలపెట్టటం హర్షణీయం. గద్దర్‌ను కూడా అదే విధంగా గౌరవించుకునేలా ప్రభుత్వం ముందుకు రావాలి. ఎవరితోనూ సరిపోల్చలేని వ్యక్తి గద్దర్. సామాజిక ఉద్యమకారుడిగా, కవిగా, గాయకుడిగా, ప్రదర్శనకారుడిగా ప్రపంచంలోనే విశిష్టమైన స్థానాన్ని సంపాదించుకున్నాడు. ఈ ప్రత్యేకతను, విశిష్టతను గుర్తించి ప్రభుత్వం గద్దర్ స్మారక కళాక్షేత్రం నిర్మాణానికి ముందుకు రావడం ముదావహం. అయితే గద్దర్ కన్నుమూసి రెండేండ్లు గడుస్తున్నా భూమి కేటాయింపు జరగకపోవటంతో కళాక్షేత్రం నిర్మాణం ముందుకు పోవటం లేదు. తెలంగాణ ప్రజల ఆశలను, ఆకాంక్షలను గౌరవించాల్సిన బాధ్యత అందరిది. తెలంగాణ అస్తిత్వ ఉద్యమ కారుల స్మారక చిహ్నాలను రాష్ట్రం నడిబొడ్డున నిర్మించుకుందాం. ఆ దిశగా గద్దర్ స్మారక కళాక్షేత్రం నిర్మాణం కోసం గద్దర్ ఫౌండేషన్ శక్తివంచన లేకుండా కృషి చేస్తుంది.

# అటకెక్కిన 'ప్రధాని 15 సూత్రాల పథకం'





దేశంలోని మైనార్టీల సంక్షేమం కోసం 2005లో 'ప్రధాని 15 సూత్రాల పథకం'ను ప్రకటించారు. అల్పసంఖ్యాక వర్గ ప్రజల సంక్షేమం కోసం ఈ పథకంలో నిర్దేశించిన కచ్చితమైన లక్ష్యాలు అమలు చేస్తామని అప్పటి ప్రధానమంత్రి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో కూడా చెప్పారు. మైనార్టీలకు విద్యావకాశాలు పెంపొందించడం, ఆర్థిక కార్యకలాపాలు, ఉద్యోగాలలో మైనార్టీలకు సమాన వాటా కల్పించేందుకు కొత్త పథకాలు--ప్రస్తుత పథకాల ద్వారా కృషి చేయడం వంటివి ఈ పథకం లక్ష్యాలు. ఇవేగాక స్వయం ఉపాధికి అవసరమైన రుణ సదుపాయాలను కల్పించడం, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో అవకాశాలు పెంపొందించడం, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో మైనార్టీలకు తగిన వాటా కల్పించి, వారి జీవన స్థితిగతులను మెరుగుపరచడం, మతసామరస్యం దెబ్బతీసే సంఘటనలను నియంత్రించడం కూడా ఉన్నాయి. ప్రధానమంత్రి 15 సూత్రాల కార్యక్రమం అమలుకు, ప్రస్తావించిన తగినంత మైనార్టీ జనాభా ఏదైనా జిల్లాలోని ఒక యూనిట్ ప్రాంతం పరిధిలో 25 శాతం మంది ఉండాలి. 1992లో జాతీయ మైనార్టీ కమిషన్ చట్టంలోని 2(ఓ) సెక్షను ప్రకారం ఈ కార్యక్రమాల లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. ఈ సెక్షన్ ప్రకారం-- ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, పార్సీలు (జోరాస్ట్రియన్లు) తదితరులను మైనార్టీలుగా గుర్తిస్తారు. ఆ వర్గాలకే ప్రయోజనాలు అందేలా లక్ష్యాలు నిర్దేశిస్తారు. మైనార్టీగా గుర్తింపు పొందిన ప్రజలు మరో రాష్ట్రంలో మెజార్టీ వర్గమైనప్పుడు, వివిధ పథకాల ప్రయోజనాలు మైనార్టీలుగా నోటిఫై చేసిన ఇతర గ్రూపులకు మాత్రమే వర్తిస్తాయి. జమ్మూ– కశ్మీర్, పంజాబ్, మేఘాలయ, సిక్కిం, మిజోరం, నాగాలాండ్ ఈ కేటగిరీ కిందకు వస్తాయి. అలాగే కేంద్రపాలిత ప్రాంతమైన లక్షద్వీప్ కూడా ఇదే కేటగిరికి వస్తుంది. మైనార్టీల బతుకులను మార్చేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి 15 సూత్రాల పథకం అటకెక్కి ఎక్కడా పూర్తిగా అమలవుతున్న దాఖలాలు లేవు. క్షేత్రస్థాయిలో ఇది పూర్తిగా పడకేసింది. ముస్లింల సంక్షేమం దృష్ట్యా ఈ పథకం అమలుకు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలి. మైనార్టీలలో చాలా వరకు తక్కువ స్థాయి పనుల్లో ఉపాధి పొందుతున్నారు. ఎక్కువగా చేతి వృత్తుల మీదనే జీవనం గడుపుతున్నారు. వారికి సాంకేతిక శిక్షణ అందించడం ద్వారా నైపుణ్యాలను పెంపొందించే కృషి జరగాలి. మైనార్టీల ఆర్థికాభివృద్ధి కార్యకలాపాలను ప్రోత్సహించే లక్ష్యంతో జాతీయ మైనారిటీల అభివృద్ధి, ఆర్థిక సహాయం సంస్థ 1994లో ఏర్పాటయింది. అది కూడా లక్ష్యాలను సాధించడంలో విఫలమైంది. ప్రధాని 15 సూత్రాల పథకం అమలు మాత్రమే మైనార్టీ వర్గాలకు చేయూత ఇస్తుంది.

# హరినామప్రదాత

శ్రీచైతన్య గౌడీయ సంప్రదాయంలో శ్రీనిత్యానంద ప్రభువుకు ఉన్న స్థానం అద్వితీయమైనది. ఆయనను సాక్షాత్తూ బలరాముని అవతారంగా పరిగణిస్తారు. శాస్త్రాల విశ్లేషణ ప్రకారం బలరాముడు గురుతత్త్వానికి మూలపురుషుడు. కృష్ణుడి వివిధ లీలల్లో ఆయనకు తోడుగా నిలిచిన బలరాముడు... ఆ పరమాత్మ స్వరూపాన్ని భక్తులకు పరిచయం చేసిన ఆదిగురువు. శ్రీకృష్ణుడు కలియుగంలో చైతన్య మహాప్రభువుగా అవతరించినప్పుడు... ఆయనకు సంకీర్తనా యజ్ఞంలో తోడ్పడడం కోసం బలరాముడు శ్రీ నిత్యానంద ప్రభువుగా ఆవిర్భవించారు. మహా ప్రభువు చేపట్టిన హరినామ ప్రచారంలో నిత్యానందుల పాత్ర ఎంతో కీలకమైనది. 'శ్రీ చైతన్య భాగవతం', 'చైతన్య చరితామృత' లాంటి గ్రంథాలు ఆయనను 'బలరామ స్వరూపం'గా నిర్ధారించాయి. నిత్యానంద ప్రభువు కరుణామయుడిగా ప్రసిద్ధి చెందారు. ఆ కరుణతత్త్వం ద్వారానే ప్రజలకు చేరువయ్యారు. నవద్వీపధామంలో జగాయి, మధాయి అనే ఇద్దరు సోదరులు ఉండేవారు. వారు మద్యపానం, జూదం లాంటి దురలవాట్లకు లోనయ్యారు. అందరితోనూ అమర్యాదగా ప్రవర్తించేవారు. హింసా ప్రవృత్తితో భయపెట్టేవారు. వారిని ఉద్ధరించాలనే సంకల్పంతో శ్రీనిత్యానందుడు వారి వద్దకు వెళ్ళి, హరినామ సంకీర్తన చేయాలని కోరారు. మధాయి కోపంగా ఒక మట్టి కుండ పెంకుతో ఆయనపై దాడి చేశాడు.

# మహాత్ముడివి మూడు బాధలు!

సత్యమే దేవుడని నమ్మిన మహామనిషి మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ. మన దేశపు భిన్నత్వంలోని ఏకత్వాన్ని మనసా వాచా కర్మణా నమ్మి ప్రజల మధ్య వైషమ్యాలు లేని సమైక్య భారతావనిని కలగన్న దార్శనికుడు. ఆయన సంప్రదాయవాది కాదు, అదే సమయంలో అభ్యుదయవాదీ కాదు. కేవలం ఇంగిత జ్ఞానంతో పనిచేసిన ఒక ఆదర్శవాది. గాంధీని జీవితాంతం బాధించిన విషయాలు ప్రధానంగా మూడు ఉన్నాయి. ఒకటి, హిందూ ముస్లిం ఐక్యత లేకపోవడం. రెండు, దళితులు అభ్యున్నతి పొందకపోవడం. మూడవది, దరిద్ర నారాయణుల్ని పేదరికం నుంచి బయట పడవేయలేకపోవడం. గాంధీ రచనలన్నిటా ఈ విషయాలే కీలకంగా ఉంటాయి. "నేను నమ్మే సిద్ధాంతాలు, ఆదర్శాలు వ్యాప్తిలో ఉన్నంత కాలం, మరణానంతరం సైతం జీవించే వుంటాను" అని చెప్పారాయన. 20వ శతాబ్ది రాజకీయ నాయకుల్లో అత్యధికంగా మానవాళిని ప్రభావితం చేసిన నాయకుడు గాంధీ. సత్యం, అహింస, సత్యాగ్రహం అనే విలువలతో ప్రపంచవ్యాప్తంగా నైతిక రాజకీయానికి మార్గదర్శిగా నిలిచాడాయన. దేశ స్వాతంత్ర్యం సిద్ధించి ఏడున్నర దశాబ్దాలు గడిచాక నేడు, గాంధీని హత్య చేసిన గాడ్సేను కీర్తిస్తూ కొందరు చేస్తున్న వ్యాఖ్యలు భారతజాతి నైతికత మీద దాడి చేయడమే. అన్ని జాతులు, మతాలు కలగలిసి సమైక్యంగా జీవించాలనే ఆకాంక్ష కోసం ఆయన చెల్లించిన మూల్యం-- ప్రాణం. ప్రజాస్వామ్యంలో హింసను, హత్య చేసిన వారిని కీర్తించడం అంటే ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీయడమే. దేశానికి గాంధీ లేకున్నా స్వాతంత్ర్యం వచ్చేదేమో కానీ, గాంధీ ఐడియాలజీ లేకుండా దేశం ఇంతటి ప్రశాంతతను పొందేది కాదు. మార్టిన్ లూథర్‌కింగ్ అమెరికాలో నల్ల జాతీయులకు హక్కులు సాధించినా, నెల్సన్ మండేలా దక్షిణాఫ్రికాకు స్వాతంత్ర్యం తెచ్చినా... మహాత్ముడి అహింసా మార్గమే వారికి ఆదర్శం. గాంధీ సత్యాగ్రహం అంటే-- తనను తాను ఆత్మపరిశీలన, ఆత్మ పరివర్తన చేసుకోవడం. మనిషిలో హింస, కోపం, అహంకారం, ద్వేషం ఉన్నప్పుడు ఇతరులకు మార్గదర్శిగా నిలవడం నైతికంగా సరైంది కాదని ఆయన నమ్మారు. ఇదే గాంధీ సత్యాగ్రహానికి పునాది. తనతో తాను నిజాయితీగా ఉండకపోతే, సత్యం కోసం సమాజంతో పోరాడే నైతిక హక్కు ఉండదని నమ్మారు. చౌరీ--చౌరా సంఘటనలో హింస జరిగిందని, తాను నైతికంగా సమాజాన్ని అహింస వైపు నడిపించడంలో విఫలమయ్యానని భావించి ఉద్యమాన్ని ఆపేశారు. ఇది గాంధీలోని ఆత్మపరిశీలనకు ఒక గొప్ప తార్కాణం. అలాగే గాంధీ దృష్టిలో ధర్మం అంటే-- సత్యం, అహింస, నైతికతపై ఆధారపడిన జీవన విధానం. ధర్మం-- వ్యక్తిగత, సామాజిక రాజకీయ రంగాలన్నిటిలోనూ నైతిక బాధ్యతను సూచిస్తుంది. వ్యక్తికీ-- వ్యక్తికీ, వ్యక్తికీ-- సమాజానికీ, సమూహానికీ-- సమూహానికీ మధ్య సంబంధాలను నిర్వచించే విలువగా ధర్మాన్ని ప్రస్తావించారు. గాంధీ దృష్టిలో సన్యాసి అంటే అంతర్ముఖ నైతికత, సామాజిక బాధ్యత, బాహ్యజీవన రీతిగా ఆచరించేవారు; ముఖ్యంగా బలహీనుల పక్షాన నిలబడే ఆధునిక వేదాంతి; సమాజం నుంచి పారిపోయేవారు కాదు, ఒక నైతిక పోరాట యోధుడు. స్వదేశీ గురించి విస్తృతంగా ప్రచారం చేసిన గాంధీ... కేవలం దేశీయ వస్తువుల వాడకం, విదేశీ వస్తువుల బహిష్కరణ మాత్రమే కాదు. దానిని ఒక సామాజిక, ఆర్థిక కార్యక్రమంగా ముందుకు నడిపారు. ఖద్దరు ఉత్పత్తి, సత్యాగ్రహం, రైతు ఉద్యమాలు, దేవాలయ ప్రవేశాలు ఇవన్నీ కూడా ప్రజలను కుల, మత రహితంగా ఐక్యం చేయడానికి ఉద్దేశించిన కార్యాచరణలు. తోటి మానవుల పట్ల ప్రేమ, దయ, గుణాలతో వ్యవహరించడం, మానవసేవే మాధవ సేవగా ఆచరించడం... గాంధీ దృష్టిలో సనాతనం. గాంధీ సనాతనవాదం ఏ విషయాలపైనా మొండిగా వ్యవహరించదు. వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఆధ్యాత్మిక మార్గాన్ని చూపుతుంది. "నా హిందూయిజం ఎవరినీ వెలివేయదు. అన్ని తరగతులను కలుపుకుపోయే సమగ్రతా సిద్ధాంతం" అంటారు గాంధీ. అస్పృశ్యతకు వ్యతిరేకంగా గాంధీ పెద్ద యుద్ధం చేశారు. హిందూ శాస్త్రాల భావం సమానత్వాన్ని ప్రసాదించేదే తప్ప అస్పృశ్యతను ప్రోది చేసేది కాదని పలు సందర్భాల్లో అన్నారు. 'హరిజన' పేరుతో ఒక పత్రికను స్థాపించి, అహింసా సిద్ధాంతానికి అస్పృశ్యత విరుద్ధమని చాటారు. సాటి మనిషిని తక్కువగా, అవమానకరంగా చూడడం భగవద్గీత సందేశానికి కూడా వ్యతిరేకమని హిందూ సమాజాన్ని హెచ్చరించారు. హిందూ మతంలో అంతర్గత సంస్కరణల కోసం పోరాటం చేసిన చిట్టచివరి నాయకుడు మహాత్మాగాంధీ. సత్యమే దేవుడని నమ్మిన ఆయన దైవాన్వేషణలో ఎవ్వరూ మతం మారాల్సిన అవసరం లేదని చెప్పారు. గాంధీ లేకుండా స్వాతంత్ర్యోద్యమాన్ని, అంబేద్కర్ లేకుండా భారత రాజ్యాంగాన్ని, నెహ్రూ లేకుండా ఆధునిక భారతాన్ని ఊహించలేం. వీరి ఆలోచనలు, ఆచరణ భారతీయ మూలాల నుంచి ఉద్భవించాయి. ఇటీవల మహాత్ముడిని తక్కువ చేస్తూ వస్తున్న పెడధోరణులు గాంధీ వ్యక్తిత్వ హననానికి చేస్తున్న ప్రయత్నాలు. పౌర సమాజం ఈ పోకడలను గుర్తించి, ప్రజలను వాస్తవికత వైపు నడిపించాల్సిన ఆవశ్యకత ఉంది.



## మహాత్ముని అడుగుజాడలలో నడవాలి

– రాయలసీమ శకుంతల



కర్నూలు, జనవరి 30: ప్రతి ఒక్కరూ జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడలలో నడవాలని రాయలసీమ మహిళ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, జాతీయ బీసీ మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఎక్స్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ రాయలసీమ శకుంతల అభిప్రాయ పడ్డారు. మహాత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం అశోక్ నగర్ లోని నిరాశ్రయా వసతి గృహం లో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శకుంతల ప్రసంగింస్తూ మహాత్మా గాంధీ గారు అహింసావాది అని శాంతి, సహనం, ఓర్పు గలవారని బ్రిటీష్ పాలకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా సహనంతో భరించి చివరకు మనకు స్వాతంత్ర్యం సంపాదించి పెట్టారని అలాంటి మహనీయుల త్యాగాలను భారతజాతి ఎన్నటికీ మరువలేదన్నారు ఈ కార్యక్రమంలోగౌతమి, వసతి గృహం నిరాశ్రయ మహిళలు పాల్గొన్నారు.

## వెంకటరత్నం మృతికి ఎమ్మెల్యే నివాళులు



పలమనేరు, జనవరి30: పలమనేరు రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వైస్ ఎంపిపి, కొలమాసన పల్లి మాజీ సర్పంచ్ వెంకటరత్నం మృతికి శాసనసభ్యులు అమర్నాథరెడ్డి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి నివాళులర్పించారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మిక గుండెపోటుతో మృతి చెందిన వెంకటరత్నం భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలుగుదేశం పార్టీకి వెంకటరత్నం చేసిన సేవలు మరువలేనివని అన్నారు. నిస్వార్థ ప్రజా సేవకుడిగా మండలంలో ఆయన సేవలు చిరస్మరణీయమని ఓ మంచి నాయకున్ని పార్టీ కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలకు గాను భౌతికకాయంపై పార్టీ జెండాను కప్పి నివాళులు తెలియజేశారు. ఇలా ఉండగా ఈరోజు పలమనేరు పట్టణంలో జరిగిన కల్తీ నెయ్యి నిరసన కార్యక్రమంలో సైతం ఆయన ఉత్సాహంగా పాల్గొని పార్టీ శ్రేణులకు ఆదర్శంగా నిలిచారని ఓ మంచి నాయకున్ని కోల్పోవడం చాలా దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. అనంతరం వారి కుటుంబీకులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సంతాప కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెంకట మునిరెడ్డి, నాయకులు జగదీష్ నాయుడు, సెల్వరాజ్, స్వతంత్ర బాబు, మంజులమ్మ లతోపాటు కొలమాసనపల్లి పంచాయతీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో వేగం పెంచాలి

– నిర్మాణాలలో ప్రగతి సాధించక పోతే చర్యలు

– అధికారులు పనితీరు మార్చు కోవాలి




నారాయణపేట ప్రతినిధి, జనవరి 30 రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తు న్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథ కంపై అలసత్వం ప్రదర్శిస్తే శాఖపర మైన చర్యలు తప్పవని జిల్లా కలెక్ట ర్ సిక్తా పట్నాయక్ హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో జిల్లా వెనుకబడి ఉండటంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి లో ఎంపీడీవో లు సమన్వయంతో పనిచేసి వారం రోజుల్లో ఇండ్ల నిర్మాణపనులను వేగంగా చేయించాలని, అవసరమైతే ఒకటి రెండు సార్లు లబ్ధిదారులను కలిసి పనులు చేయించాలన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల లక్ష్య సాధన పై కలెక్టర్ అన్ని మండలాల ఎంపీడీ వోలు,ఎంపివో లు,ఏఈలు,పంచా యతీ కార్యదర్శులతో మండలాల వారీగా సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఇండ్ల నిర్మాణాలలో దామరగి ద్ద మండలం అత్యంత వెనుక బడి ఉండటంపై ఆ మండల ఎంపీడీవో ను సంజాయిషి అడిగారు. పద్ధతి మార్చుకోవాలని, పనితీరుమెరుగు పరచు కోవాలని తేల్చి చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలే కాకుం డా ఉపాధి హామీ పథకం కింద కూ లీలకు వంద రోజుల పని కల్పించ డంలో కూడా జిల్లా ప్రగతి మిగతా జిల్లాల కంటే చాలా వెనక బడి ఉం దని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. అధికారులు ఇకపై స్థానికంగానే ఉండాలని కరాఖండిగా తెలిపారు. ఇండ్ల నిర్మాణాలలో టార్గెట్ పూర్తి చేసిన గ్రామాల పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్ అభినందించారు. టార్గెట్ ఎలా రీచ్ అయ్యా రో ! మిగతా పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయాలని సూచించారు. అలాగే జిల్లాలోని అన్ని గ్రామాలకు కొత్త సర్పంచులు వచ్చా రని, వారితో సమన్వయం చేసుకు ని పరిపాలనను ముందుకు సాగిం చాలని, పారిశుద్ధ్యం, తాగునీటి స రఫరాకు ఆటంకం కలగకుండా కార్యదర్శులు ముందస్తు జాగ్రత్త చర్య లు తీసుకోవాలన్నారు. గ్రామాలలో ఆస్తి పన్ను వసూళ్ల పై దృష్టి పెట్టాల ని తెలిపారు.వారం రోజుల్లోఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని తాను స్వయంగా పర్య వేక్షిస్తానని, లక్ష్యసాధన పై దృష్టి పెట్టని వారిపై చర్యలు తీసుకుంటారని ఆమె స్పష్టం చేశారు.ఈ సమీక్షలో హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, జిల్లా పంచా యతీ అధికారి సుధాకర్ రెడ్డి పా ల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్ట పరిరక్షణకు సీపీఎం ప్రతిజ్ఞ




డోన్, జనవరి 30: మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా డోన్ మండలం కోట్లవారి పల్లెలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (వీ+చీ=జి+రా) పరిరక్షణకు ప్రతిజ్ఞ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ, మండల కార్యదర్శులు నక్కి శ్రీకాంత్, రామాంజనేయులు, శివరాం, సీఐటీయు పట్టణ కార్యదర్శి, మండల కో–కన్వీనర్ నాగమద్దయ్యతో పాటు వ్యవసాయ కార్మికులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మహాత్మా గాంధీ స్ఫూర్తితో గ్రామీణ పేదలకు, రైతులకు, కూలీలకు అండగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడానికి సమిష్టిగా పోరాడతామని ప్రకటించారు. గ్రామీణ పేదలకు 'పని హక్కు' కల్పించిన ఏకైక చట్టం ఉపాధి హామీ చట్టమని తెలిపారు. ఈ చట్టం వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధికి దోహదపడిందని పేర్కొన్నారు. పురుషులతో పాటు మహిళలకు సమాన వేతనం, వికలాంగులకు ఉపాధి అవకాశాలు, పని ప్రదేశాల్లో కనీస సదుపాయాలు, శ్రమకు గౌరవం వంటి అంశాలు ఈ చట్టం ద్వారా సాధ్యమయ్యాయని తెలిపారు. వ్యవసాయాభివృద్ధి, గ్రామాభివృద్ధికి కీలకంగా నిలిచిన ఈ చట్టాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను సీపీఎం తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి కార్పొరేట్లకు అనుకూలమైన కొత్త చట్టాలను తీసుకురావాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ చట్టం నుంచి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మధుశేఖర్, శ్రీనివాసులు, రాజశేఖర్, నాగేశ్వరరావు, ప్రతాప్, జయ చంద్రుడు, నాగరాజు, కుమార్‌లతో పాటు పెద్ద సంఖ్యలో వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.




## దొంగతనాల పట్ల అప్రమత్తతే భద్రతకు మూలం

– ప్రజలకు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ కీలక సూచనలు



కర్నూలు, జనవరి 30: రోజురోజుకూ బంగారం ధరలు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో దొంగతనాలకు అవకాశం ఇవ్వకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా గృహాల్లో బంగారం, విలువైన ఆభరణాలను నిర్లక్ష్యంగా ఉంచకుండా భద్రంగా భద్రపరచుకోవాలని, అవసరమైతే బ్యాంక్ లాకర్లలో ఉంచుకోవడం మరింత సురక్షితమని సూచించారు. ఇటీవల జిల్లాలో చోటుచేసుకుంటున్న దొంగతనాల నేపథ్యంలో ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ కోరారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, అయితే ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల భద్రత పట్ల బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. నిర్లక్ష్యం వహిస్తే నేరగాళ్లు అవకాశంగా మలుచుకుంటారని హెచ్చరించారు. ఇళ్లలో బంగారు ఆభరణాలు, నగదు వంటి విలువైన వస్తువులను ఎక్కువగా నిల్వ ఉంచకుండా సురక్షిత ప్రదేశాల్లో భద్రపరచాలని, ఇళ్ల వద్ద సీసీటీవీ కెమెరాలు, అలారాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలను ముందుగానే అరికట్టవచ్చని తెలిపారు. పోలీసులు ప్రతిరోజూ గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. అపరిచిత వ్యక్తులు బంగారానికి మెరుగులు దిద్దుతామని, పాలిష్ చేస్తామని చెప్పుతూ ఇళ్లలోకి ప్రవేశించే ప్రయత్నం చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే వివాహాలు, శుభకార్యాల సమయంలో బంగారు ఆభరణాలు ధరించినప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, గుంపులుగా ఉండే ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్ వంటి ఘటనలు జరిగే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. పట్టణాలు, గ్రామ శివారుల్లోని ఇళ్లు, ఒంటరిగా నివసించే వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకొని నేరగాళ్లు రెక్కీ నిర్వహిస్తూ, నంబర్ ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాలతో వచ్చి చోరీలు, చైన్ స్నాచింగ్‌లు చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. ఉత్సవాలు, జాతరలు, రద్దీ ప్రాంతాలకు వెళ్లేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ బంగారు నగలు ధరించకపోవడం ఉత్తమమని సూచించారు. అపార్ట్‌మెంట్లు, ఇళ్ల వద్ద భద్రతకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఒంటరిగా నడిచేటప్పుడు, ప్రయాణాల్లో ఉండేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యంత విలువైన ఆభరణాలను ఇంట్లో కాకుండా బ్యాంక్ లాకర్లలో ఉంచుకోవడం సురక్షితమని తెలిపారు. ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, దొంగతనాల ప్రయత్నాలు గమనించినా వెంటనే డయల్ 100 / డయల్ 112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టడం సాధ్యమవుతుందని, అప్రమత్తతే భద్రతకు మూలమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## పాత బజార్‌లో ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి పర్యటన

– రోడ్డు ప్యాచ్ వర్క్‌కు తక్షణ ఆదేశాలు





డోన్, జనవరి 30: డోన్ పట్టణంలోని పాత బజార్ ప్రాంతాన్ని డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి వ్యాపారస్తులు, స్థానిక ప్రజలతో సమావేశమై ప్రాంతంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే వివరంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా పాత బజార్ ప్రాంతంలో రోడ్డు దుస్థితి కారణంగా వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే , ప్రజలకు, వ్యాపారులకు తక్షణ ఉపశమనం కలిగించేలా వెంటనే రోడ్ ప్యాచ్ వర్క్స్ ప్రారంభించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే పాత బజార్ ప్రాంతంలో త్వరలోనే నూతన రోడ్డుకు మంజూరు చేస్తామని, పనులు పూర్తి స్థాయిలో చేపట్టి శాశ్వత పరిష్కారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల సౌకర్యార్థం పాత ప్రభుత్వ ఆసుపత్రిని కూడా మరమ్మత్తులు పూర్తి చేసి త్వరలో ప్రజలకు పూర్తిగా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. పట్టణ అభివృద్ధిలో వ్యాపారులు, ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## డోన్ ఎమ్మెల్యే నివాసంలో కోట్ల దంపతులను సత్కరించిన కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ



డోన్, జనవరి 30: కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె కృష్ణమ్మ శుక్రవారం డోన్ పట్టణంలోని డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిని, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి శ్రీ కోట్ల సుజాతమ్మని పూలమాలలతో మర్యాదపూర్వకంగా సత్కరించారు. ఈ భేటీ సందర్భంగా నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, రానున్న కార్యక్రమాలపై పరస్పరంగా చర్చించినట్లు సమాచారం. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి ప్రజలతో ముఖాముఖీ



డోన్, జనవరి 30: డోన్ మండలంలోని మల్లంపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి పాల్గొని గ్రామ ప్రజలతో నేరుగా ముఖాముఖీ సమావేశమయ్యారు. గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలు, అవసరాలు, అభివృద్ధికి సంబంధించిన సూచనలను శ్రద్ధగా విని నోట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి గ్రామం మౌలిక సదుపాయాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను నేరుగా తెలుసుకునేందుకే రచ్చబండ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. మల్లంపల్లి గ్రామంలో నెలకొన్న రహదారుల అభివృద్ధి, తాగునీటి సమస్య పరిష్కారం, నూతన పెన్షన్ల మంజూరు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాల మెరుగుదల, పాఠశాలలు మరియు ఇతర విద్యాసంస్థల అభివృద్ధి వంటి అంశాలపై గ్రామస్తులతో ఎమ్మెల్యే సమగ్రంగా చర్చించారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలోని ఉరి వాకిలి పాతదై శిథిలావస్థకు చేరిందని, భక్తులు మరియు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే, రూ. 25 లక్షల మంజూరుకు ప్రాతిపదికన నూతన వాకిలి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను తక్షణమే ఆదేశించారు. రచ్చబండ కార్యక్రమంలో రైతులు, మహిళలు, యువతతో ప్రత్యేకంగా సమావేశమై వారి అభిప్రాయాలు, సూచనలు, ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. గ్రామస్తులు ప్రస్తావించిన సమస్యలను దశలవారీగా పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో కూడా ప్రజలతో నిరంతరం సంపర్కంలో ఉంటూ గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ రచ్చబండ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ: విద్యార్థులతో మమేకమైన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి



డోన్, జనవరి 30: డోన్ పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల హాజరు శాతం, బోధనా విధానం, మౌలిక సదుపాయాల పరిస్థితిని ఎమ్మెల్యే సమగ్రంగా పరిశీలించారు. ప్రత్యేకంగా ఉచిత మధ్యాహ్న భోజన పథకం కింద భోజన తయారీ జరుగుతున్న విధానం, వంటశాల పరిశుభ్రతను నిశితంగా పరిశీలించి సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యతతో పాటు పరిశుభ్రతపై ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో మమేకమై వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడుతూ వారి చదువు, భవిష్యత్ లక్ష్యాలపై ఆసక్తిగా ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఆత్మీయతకు విద్యార్థులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి సరదాగా వాలీబాల్ ఆట ఆడి, వారిలో ఉత్సాహం నింపారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలని, క్రమశిక్షణతో కృషి చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఎమ్మెల్యే ప్రోత్సహించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, బోధనా ప్రమాణాలు మెరుగుపడేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.

విద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## డోన్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి ఘన నివాళులు



డోన్, జనవరి 30: మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా డోన్ పట్టణంలోని గాంధీ విగ్రహానికి డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం గాంధీజీకి అర్పించిన స్మరణార్థంగా గౌరవప్రదంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహాత్మా గాంధీ గారి త్యాగాలు, అహింసా మార్గం, సత్యాగ్రహ సిద్ధాంతాలు మరియు దేశ స్వాతంత్ర్య సాధనలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అహింస ద్వారానే దేశానికి స్వాతంత్ర్యం సాధ్యమైందని, గాంధీజీ బోధించిన సత్యం, సేవ, త్యాగం నేటి తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. గాంధీజీ ఆదర్శాలు కేవలం మాటల్లో కాకుండా ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలోకి రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. వ్యక్తిగత జీవనంలో క్రమశిక్షణ, సమాజంలో సామరస్యం, దేశం పట్ల బాధ్యత అనే విలువలను గాంధీజీ నుంచి నేర్చుకోవాలని అన్నారు. యువత గాంధీజీ చూపిన మార్గాన్ని అనుసరిస్తే దేశ భవిష్యత్తు మరింత బలపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. గాంధీజీ స్మృతిని స్మరించుకుంటూ జై హో అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ కోత్రిక హరి కిషన్, టిడిపి పట్టణ అధ్యక్షుడు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు